సమాచారం

నేడు జాబ్ మేళా

శేరిలింగంపల్లి: జీహెచ్ఎంసీ సహకారంతో లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ అంబేడ్కర్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరై ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన వారు, ఫెయిల్ అయిన వారు కూడా జాబ్ మేళాకు హాజరుకావచ్చన్నారు. రిటైల్, లాజిస్టిక్స్, బ్యాంకింగ్, ఫార్మసీ, ఐటీ, హాస్పిటాలిటీ, మాన్యూఫాక్చరింగ్ తదితర ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాల కోసం 90593 05512లో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు టెలికాంనగర్, ఆర్‌టీటీసీ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్అండ్‌టీ టవర్స్, టెలికాంనగర్ స్ట్రీట్ నెంబర్ 22,23,24 ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: మాదాపూర్‌లోని గాయత్రినగర్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు హుందాయ్, ఎన్ఐఏ, గాయత్రినగర్, రైల్వేట్రాక్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు.

- వివేకానందనగర్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఎన్ఐఏ, హుందాయ్, అయ్యప్పసొసైటీ, వివేకానందనగర్, ఎస్ కన్వెన్షన్, చందానాయక్ తండా తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: తారానగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఉమారాణి తెలిపారు. ఉ.10 గంటల నుంచి మ.1 గంట వరకు సుదర్శన్‌నగర్‌కాలనీ, ఆలిండియా ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్‌కాలనీ, భాగ్యలక్ష్మీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించాలని కోరారు.

- నేతాజీనగర్ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డొయన్స్ టౌన్‌షిప్ కాలనీలో విద్యుత్ ఉండదని తెలిపారు.

తబ్రేజ్‌ఆలమ్‌కు పీహెచ్‌డీ

రాయదుర్గం: మనూ పరిశోధక విద్యార్థి తబ్రేజ్ ఆలమ్‌కు గురువారం పీహెచ్‌డీ డిగ్రీని ప్రకటించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ విభాగంలో అసోసియేషన్ ప్రొఫెసర్ మొహ్మద్ ముజాఫర్‌హుస్సేన్‌ఖాన్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 'బిహార్‌లో సెకండరీ స్కూల్ టీచర్స్ యొక్క వృత్తిపరమైన సామర్థ్యాలు, నిబద్ధత, నీతి–ఒక అధ్యయనం' అనే అంశంపై థీసిస్‌ను సమర్పించారు.

జలమండలి అధికారుల వివరాలు...

హఫీజ్‌పేట్ : హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి శేరిలింగంపల్లి డివిజన్‌లో మంచినీటి, సివరేజ్ సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయవచ్చు.

శేరిలింగంపల్లి డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ : 9989989535

మాదాపూర్ సబ్ డివిజన్..

పీ.జె. శ్రీనారాయణ (డీజీఎం, మాదాపూర్) :9989988850
బి. నివర్తిన్ (మేనేజర్, మాదాపూర్) :7995660978
నరేందర్‌రెడ్డి (మేనేజర్, గచ్చిబౌలి): 7331185784
యాదయ్య (మేనేజర్, నల్లగండ్ల): 9154297400
సందీప్ కుమార్ (మేనేజర్, కొండాపూర్): 9550731232
విక్రమ్ రెడ్డి (మేనేజర్, డోయన్స్): 8096477465

చందానగర్ సబ్ డివిజన్..

టి. నాగప్రియ (డీజీఎం, మియాపూర్): 9989996001
వి. సాయి చరిత (మేనేజర్, మియాపూర్) :9154866702
ఎస్‌వీఎస్ సుబ్రమణ్యం రాజు (మేనేజర్, చందానగర్): 9989989045
వై.సునీత (మేనేజర్, దీప్తిశ్రీనగర్): 9154867431
మానస (మేనేజర్, హఫీజ్‌పేట్): 7331185788

ఆర్సీపురం సబ్ డివిజన్..

శివ కృష్ణ (డీజీఎం): 7337350848
ఎం.జనార్దన్ (మేనేజర్, ఆర్సీపురం): 9989991590
వి.ప్రవీణ్‌కుమార్ (మేనేజర్, పటాన్‌చెరు): 8790011977
మంచినీటి ట్యాంకర్ కోసం :155313

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి యూపీహెచ్‌సీలో కంటి వెలుగు కార్యక్రమంలో మహిళకు కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ తదితరులు

గచ్చిబౌలి/రాయదుర్గం/హఫీజ్‌పేట్/శేరిలింగంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమం గురువారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ప్రారంభమైంది. తొమ్మిది కంటివెలుగు కేంద్రాలను ప్రారంభించారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని పనిదినాల్లో ఈ కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. 18 సంవత్సరాలు నిండిన వారు ఆధార్‌కార్డు తీసుకొస్తే కంటి పరీక్షలు చేస్తారు.

- కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ తెలిపారు.రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజనలతో కలిసి గురువారం ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ, ఈఈ శ్రీనివాస్, సర్కిల్ ఉప వైద్యాధికారి నగేష్ నాయక్, ప్రాజెక్టు ఆఫీసర్ మాన్వి, ఏఈ సునీల్, శానిటరీ సూపర్ వైజర్ జలంధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మొదటి రోజు 2,251 మందికి పరీక్షలు

శేరిలింగంపల్లి మండల పరిధిలో మొదటిరోజు 2,251 మందికి కంటి పరీక్షలు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ తెలిపారు. కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. 538 మందికి కళ్ల అద్దాలు అందజేశారు.

పీజేఆర్ స్టేడియంలో....

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియంలో స్థానిక కార్పొరేటర్ మంజులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ సుధాంశ్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సృజన తదితరులు పాల్గొన్నారు.

- రాయదుర్గం వార్డు కార్యాలయ ప్రాంగణంలో కంటివెలుగు శిబిరాన్ని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. నాయకులు కృష్ణముదిరాజ్, హన్మంతు నాయక్, కృష్ణయాదవ్,నరేందర్, శ్యామ్‌యాదవ్,విష్ణు, దుర్గారామ్, గోపాల్, వెంకట్ పాల్గొన్నారు.
- హఫీజ్‌పేట్ డివిజన్ జనప్రియఅపార్ట్‌మెంట్స్‌లో.. కార్పొరేటర్ పూజితాగౌడ్ ప్రారంభించారు.
- మియాపూర్ డివిజన్ మయూరినగర్ కమ్యూనిటీ హాల్‌లో.. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించి మాట్లాడుతూ 100 రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఉషారాణి, డాక్టర్ రవీన, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో .. కంటి పరీక్ష చేయించుకుంటున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

- అంజయ్యనగర్ సగర సంఘం, కొత్తగూడ కమ్యూనిటీహాల్‌లో కంటివెలుగు కార్యక్రమాలను కొండాపూర్ కార్పొరేటర్ షేక్‌హమీద్‌పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జ్యోత్స్న, డీఈఓబి నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనప్రియ అపార్ట్‌మెంట్‌లో.. కార్పొరేటర్ పూజితాగౌడ్



మయూరీనగర్‌లో.. కార్పొరేటర్ ఉప్పలపాటిశ్రీకాంత్



అంజయ్యనగర్‌లో.. కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్

ఈపీటీఆర్ఐ, సీఎంఈటీ ఎంఓయూ

గచ్చిబౌలి: ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్, నైపుణ్య శిక్షణ కోసం ఈపీటీఆర్ఐ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిజర్వ్ ఇనిస్టిట్యూట్), సీఎంఈటీ (సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ)లు ఎంఓయూ కుదుర్చుకున్నాయి. గచ్చిబౌలిలోని ఈటీపీఆర్ఐలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్, సీఎంఈటీ డైరెక్టర్ రతీష్ ఒప్పంద సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలు, ఈ వేస్ట్ రీసైక్లింగ్, లిథియం అయాన్ రీసైక్లింగ్, మొబైల్ డిస్‌ప్లే యూనిట్లు, రేర్‌ఎర్త్ మెటల్స్, సీఎఫ్ఎల్ బల్బుల నుంచి లోహాల రికవరీ తదితర అంశాలను చర్చించారు. ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్, టెస్టింగ్‌లపై శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో చీఫ్ సైంటిస్టు ఎస్.రవీందర్, డాక్టర్ జె.స్వరాజ్, డాక్టర్ జెఎస్ శ్రీనివాస్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంగీతోత్సవాలు



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవాలు సందర్శకులను అలరిస్తున్నాయి. రెండవరోజు గురువారం విద్వాన్ రాయప్రోలు సుధాకర్‌చే వీణా కచేరీ, విద్వాన్ విద్యాసాగర్‌చే మృదంగం, విద్వాన్ శ్రీకాంత్ కంజీరాపై అలరించారు. విద్వాన్ రాణీ శ్రీనివాస్ శర్మ, వయోలిన్‌పై, విద్వాన్ భట్టి పవన్ సింగ్ మృదంగంపై, కృష్ణశ్రావణ్ కంజీరా పై ,శ్రీకాంత్ గాత్ర కచేరీ చేశారు.

అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్ప నగేష్, వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జీహెచ్ఎంసీ రామచంద్రాపురం సర్కిల్ ఉప కమిషనర్ బాలయ్య, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్

గచ్చిబౌలి: కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో 20 మందికి వ్యాక్సినేషన్ చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరదాచారి తెలిపారు. గురువారం కొవిషీల్డ్ మొదటి డోస్ నలుగురికి , రెండో డోస్ 7 మందికి, బూస్టర్ డోస్ 9 మందికి వేశారని ఆయన తెలిపారు.

పాజిటివ్ నిల్

గచ్చిబౌలి: కొండాపూర్ ఏరియా జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన కొవిడ్ టెస్ట్‌లలో జీరో పాజిటివ్ అని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరదాచారి తెలిపారు. గురువారం కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో 25 మందికి కొవిడ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఆరుగురికి ఆర్‌టీపీసీఆర్, 19 మందికి రాపిడ్ యాంటిజెన్ టెస్ట్‌లు చేశారు.

'భారత్ స్వేచ్ఛపై ప్రశంస'

రాయదుర్గం: విశ్వాసం, కుటుంబం, స్వేచ్ఛ అంశాలు సమాజ ప్రాథమిక నిర్మాణ వస్తువులని నార్వేజియన్ పాస్టర్ జాన్ ఆగే టోర్ప్ అన్నారు. భారత్ పర్యటనలో ఉన్న ఆయన గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని యూజీసీ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (యూజీసీ–హెచ్‌ఆర్‌డీసీ)ఆధ్వర్యంలో 'భారతదేశంలో సంస్కృతి, శాంతి' అంశంపై నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయుల స్వేచ్ఛను ప్రశంసించాడు. తాను నార్వేలో పూర్తిగా అహింసాత్మకమైన అబార్షన్ వ్యతిరేక ప్రచారాలలో పాల్గొన్నానని గుర్తు చేశారు. గాంధీతత్వం ఎప్పటికీ బయటకు పోదు అని వ్యాఖ్యానించారు. అంతకు ముందు జాన్ ఆగే టోర్ప్ ఉర్దూ విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్‌హసన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్‌తో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

ఆర్కిటెక్చర్‌లో అవకాశాలపై వెబినార్

పటాన్‌చెరు టౌన్: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్, విశాఖపట్టణం సంయుక్తంగా ఆర్కిటెక్చర్‌లో విజయవంతమైన కెరీర్ అనే అంశంపై జనవరి 21 శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి నుంచి నాలుగు గంటల మధ్య వెబినార్ నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది నుంచి వరుసగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబినార్లలో భాగంగా దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గ్లాస్గో (స్కాట్లాండ్)లోని స్ట్రాత్‌క్లైడ్ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టభద్రురాలు, విద్యావేత్త, ప్రముఖ రూపశిల్పి కృష్ణకోళి దత్తా ఈ వెబినార్‌లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధా రాయ్ sroy2@gitam.edu కు మెయిల్ చేయాలని సూచించారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పటాన్‌చెరు టౌన్: ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు క్రాంతి అన్నారు. గురువారం పటాన్‌చెరు పాశమైలారం గ్రామ పంచాయతీలో జెకె ఫెన్నర్ ఇండియా సహకారంతో కొనసాగుతున్న టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ తరగతులను పరిశీలించారు. కార్యక్రమంలో పాశమైలారం సర్పంచ్ పోచయ్య, ఉపసర్పంచ్ కృష్ణ యాదవ్, ఎంపీటీసీ సరిత, హెచ్‌ఆర్ ఆదిత్య పాల్గొన్నారు.

డిజైర్ డిజైనర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన డిజైర్ డిజైన్ ఎగ్జిబిషన్‌ను చీఫ్ ఆర్గనైజర్ అనిత అగర్వాల్ పలువురు మోడల్స్‌తో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో వివాహాది శుభకార్యాలకు కావాల్సిన వస్త్రాభరణాలు అందుబాటులో ఉన్నాయి. ఫెస్టివ్, వెడ్డింగ్, డిజైనర్, ఫ్యాషన్, ఎక్స్‌క్లూజివ్ లైఫ్‌స్టైల్ డెకార్, యాక్సెసరీస్‌లు అందుబాటులో ఉన్నాయి.



ఫిబ్రవరిలో మనూలో అంతర్జాతీయ సదస్సు

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27, 28వ తేదీలలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్, సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సల్మాన్ ఏ ఖాన్ గురువారం తెలిపారు. ఈ సదస్సులో పత్ర సమర్పణ చేయడానికి ఫిబ్రవరి 15 ఆఖరు అని పేర్కొన్నారు. 'ఎస్‌టీఐ భవిష్యత్తు–విద్య, నైపుణ్యాలు, పనిపై ప్రభావాలు' అనే అంశంపై, 'మిల్లెట్స్–ఫ్యూచర్ ఫుడ్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

కంటి వెలుగు శిబిరంను పరిశీలించిన కలెక్టర్

పటాన్‌చెరు టౌన్: 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శరత్ అన్నారు. పటాన్‌చెరు, చిట్కుల్, రుద్రారం గ్రామంలో అదనపు కలెక్టర్ రాజార్షిషా, డీఆర్‌డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రూ.10 లక్షల నగదు, బ్రాస్‌లెట్, రింగ్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

పటాన్‌చెరుటౌన్: తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. భారీ మొత్తంలో నగదు, బంగారం ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. క్రైం సీఐ బీసన్న కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ తేజ కాలనీకి చెందిన నందూరి గోపీచంద్ రాజ్ ఈ నెల 14వ తేదీ సంక్రాంతి పండగకు సొంతూరు గుంటూరు వెళ్లాడు. తిరిగి 19వ తేదీ రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో దాచిన రూ.10 లక్షల నగదు, బ్రాస్‌లెట్, రింగ్‌ను ఎత్తుకెళ్లిన్నట్లు గ్రహించాడు. చోరీ విషయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ వేణుగోపాల్‌రెడ్డి, క్రైం సీఐ బీసన్న, ఎస్ఐ రామానాయుడు, క్లూస్ టీం సిబ్బంది ఆధారాలు సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

పటాన్‌చెరుటౌన్: మానసిక స్థితి సరిగాలేని ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా అలిగేడుకు చెందిన రాజయ్య(62) గత ఏడాది దసరా పండుగ రోజు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు అదృశ్యమైనట్లు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండురోజుల క్రితం పటాన్‌చెరు బస్టాండ్‌లో కుటుంబ సభ్యుల్లో ఒకరైన శ్రీనివాస్‌కు కనిపించాడు. దీంతో రాజయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. శ్రీనివాస్ ఫోన్ మాట్లాడుతుండగా అక్కడి నుంచి రాజయ్య అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు గురువారం పటాన్‌చెరు పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు.

పోలీసులకు ప్రజల సహకారం అవసరం

మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి

కేపీహెచ్‌బీ కాలనీ: నేర నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని, అలాగే ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. గురువారం ఆమె కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించారు. ఎక్కువగా చోరీలు జరిగే హౌసింగ్‌బోర్డు కాలనీతో పాటు ధర్మారెడ్డి కాలనీ, అడ్డగుట్ట సొసైటీ, హైదర్‌నగర్, వసంత్‌నగర్ తదితర కాలనీల్లో క్రైం డీసీపీ నర్సింహారెడ్డి, సిఐ కిషన్‌కుమార్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఇష్టారాజ్యంగా పార్కు చేస్తున్న ద్విచక్ర వాహనాలు చోరీకి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్స్ నిర్వాహకులు పార్కింగ్ ఏరియాను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. నేరగాళ్లను పట్టుకునేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ సాధ్యమని ఆ దిశగా కాలనీల ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పటిష్టమైన చర్యలను చేపట్టాలని కోరారు.



కేపీహెచ్‌బీలో పర్యటిస్తున్న డీసీపీ శిల్పవల్లి, క్రైం డీసీపీ నర్సింహారెడ్డి, సిఐ కిషన్‌కుమార్

మనమంతా ఒక్కటే..

- స్నేహభావం పెంపొందించడం ఎక్స్‌ప్లోరర్స్ లక్ష్యం
- వీకెండ్స్‌లో ట్రెక్కింగ్, వాకింగ్, నేచర్‌వాక్, రాక్ క్లైంబింగ్
- 22న ఎక్స్‌ప్లోరర్స్ హైదరాబాద్ సిటీ టూర్



క్యాంపస్‌లో ఇటీవల నిర్వహించిన ట్రెక్కింగ్, వాకింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు (ఫైల్)

రాయదుర్గం: ఆహ్లాదపూరిత వాతావరణం.. వృక్ష సంపద... జంతుజాలం...ప్రకృతి అందాల వీక్షణ.. ఒకరి పట్ల మరొకరికి స్నేహభావం పెంపొందించడమే లక్ష్యంగా 'ఎక్స్‌ప్లోరర్స్' చేస్తున్న కృషి ఫలిస్తోంది. హెచ్‌సీయూలో 2018లో ప్రారంభించిన కార్యక్రమంతో ఇప్పటి వరకు దాదాపు 25 దాకా నిర్వహించారు. సీనియర్లు, జూనియర్లు అనే భావన లేకుండా విభిన్న ప్రాంతాలు, భాషలు, మతాలు, కులాలకతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చడం, మనమంతా ఒక్కటే అనే భావన పెంపొందించేలా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు ఉంటాయి. ప్రధానంగా వీకెండ్స్, సెలవుల సమయంలోనే ఏర్పాట్లు చేస్తుండడంతో మంచి ఆదరణ వస్తోంది.

వాకింగ్..ట్రెక్కింగ్..లేక్ వాక్.. రాక్ క్లైంబింగ్.

- హెచ్‌సీయూలో సహజ సిద్ధంగా ఏర్పడిన భారీ బండరాళ్లు పలుచోట్ల దర్శనమిస్తాయి. వాటినే వర్జిన్‌రాక్స్, టెంపుల్ రాక్, వైట్‌రాక్స్ అని పిలుస్తుంటారు.
- ఈ ప్రాంతాల్లో ఎక్స్‌ప్లోరర్స్ ట్రెక్కింగ్, నేచర్‌వాక్, లేక్ వాక్, రాక్ క్లైంబింగ్ చేస్తున్నారు.
- ప్రకృతి అందాలు ఆహ్లాదంతోపాటు తీయని అనుభూతిని మిగులుస్తున్నాయి.

తెలంగాణ సంస్కృతిని తెలిపేందుకు సిటీ టూర్

- దేశంలోని విభిన్న ప్రాంతాల నుంచి హెచ్‌సీయూకు వచ్చి చదువుకునే విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిని తెలియజేయడానికి సిటీ టూర్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందిస్తుంటారు.
- నగరంలోని సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, గోల్కొండ, ట్యాంక్‌బండ్‌కు ఏర్పాట్లు చేస్తారు.
- హెచ్‌సీయూ ఎక్స్‌ప్లోరర్స్ ప్రతినిధులు సాక్షి, అక్షయ్, సుమంత్, గీతాంజలి, కరన్‌లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.
- ఆయా చోట్ల సంస్కృతి, వేషభాషలు, ఇతర అంశాలను వివరించేలా కూడా ఏర్పాట్లు చేశారు.

కొత్త విద్యార్థులకు అనుభూతి



క్యాంపస్‌లోని అందాలు తిలకిస్తూ వాకింగ్, ట్రెక్కింగ్ చేయడం ద్వారా అందరిలో మరింత స్నేహభావన పెంపొందించడమే లక్ష్యం. ఏబీవీపీ హెచ్‌సీయూ శాఖ సంపూర్ణ మద్దతు ఉంటుంది. క్యాంపస్‌తోపాటు నగరంలో ముఖ్యమైన ప్రాంతాలు, ఇక్కడి సంస్కృతి తెలుసుకునేందుకు అవకాశం కలిగించడమే దీని ముఖ్య ఉద్దేశం.

–నమ్రతాసింగ్, ఏబీవీపీ అధ్యక్షురాలు, హెచ్‌సీయూ క్యాంపస్

స్నేహ భావన పెంపొందించడమే లక్ష్యం



దేశంలోని విభిన్న ప్రాంతాల వారికి అందరం ఒకటే అనే భావన ఏర్పడేలా చేయడమే లక్ష్యం. నగర టూర్‌లో ఇక్కడి సంస్కృతిని తెలుసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. ఇందులో అందరూ ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ ఏడాది మొదటి కార్యక్రమం.

–సుమంత్, ఎక్స్‌ప్లోరర్స్ నిర్వాహకులు



